క్లుప్తంగా

ఈశ్వర వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు



కల్లూరులో నందికోళ్ల ఉత్సవం

కల్లూరు: కల్లూరు ఈశ్వర వీరభద్ర స్వామి దేవస్థానం శ్రావణమాసం ఉత్సవాల్లో భాగంగా చివరి సోమవారం స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అభిషేకాలు, మధ్యాహ్నం మహానైవేద్యం, మహా మంగళహారతి, అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం నందికోళ్లతో గ్రామోత్సవం కల్లూరు పుర వీధుల మీదుగా చేపట్టారు. ఈ సందర్భంగా వీరశైవ లింగాయత్ సమితి అధ్యక్షుడు చంద్రశేఖరప్ప మాట్లాడుతూ అన్యాక్రాంతంలో ఉన్న దేవాలయాల భూములను పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, ప్రధాన కార్యదర్శి పెద్ద లక్ష్మయ్య, మల్లయ్య, శంకరయ్య, పవన్‌కుమార్, నవీన్ కుమార్, వీరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



సిబ్బందికి సూచనలిస్తున్న హేమలత

కోడుమూరు రూరల్: వర్షాలతో సీజనల వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని రాష్ట్రీయ బాలస్వస్థ కార్యక్రమ జిల్లా కో–ఆర్డినేటర్ హేమలత వైద్య సిబ్బందిని ఆదేశించారు. సోమవారం కోడుమూరులో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి వైద్య సిబ్బందికి సూచనలిచ్చారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు, వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కోడుమూరు పీహెచ్‌సీ కో–లోకేటెడ్ వైద్యాధికారి శ్రీమంత్‌మాదన్న, ఎంపీహెచ్‌ఓ నరసప్ప, హెల్త్ సూపర్‌వైజర్స్ కమాల్‌సాహెబ్, ఉమాబాయి పాల్గొన్నారు.

పంట మునక వివరాలు ఇవ్వండి



సి.బెళగల్‌లో పత్తి పంటను పరిశీలిస్తున్న ఏఓ మల్లేష్‌కుమార్

సి.బెళగల్: కురుస్తున్న వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులు ఆ వివరాలను ఆయా గ్రామాల్లోని వ్యవసాయ సహాయకులకు అందజేయాలని మండల వ్యవసాయ అధికారి మల్లేష్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన మండలంలోని ఇనగండ్ల, సి.బెళగల్ గ్రామాల్లో పంట పొలాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రెండు రోజులుగా మండలంలో కురిసిన వర్షాలతో పంటలు పూర్తిగా నీటిలో మునిగినట్లయితే వెంటనే వివరాలు తమకు తెలిజేయాలన్నారు. పొలాల్లో నీటిని తొలగించిన తరువాత ఒక లీటరు నీటికి 5 గ్రాముల పొటాషియం నైట్రేట్ కలిపి పంటలపై పిచికారీ, లేదా.. ఒక లీటరు నీటిలో 20 గ్రాముల యూరియాను కలిపి పిచికారీ చేయాలని చెప్పారు. వేరు వ్యవస్థ కుళ్లకుండా పైవాటితో పాటు, 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ ద్రావణాన్ని మొదళ్ల వద్ద పిచికారీ చేయాలని వివరించారు.

ధరలు నియంత్రించడంలో ప్రభుత్వం విఫలం

కల్లూరు : నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య అన్నారు. సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా సోమవారం కల్లూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద నగర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కె. ఆంజనేయులుకు వినతి పత్రమిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం, నాయకులు రామకృష్ణారెడ్డి, మహేష్, నాగరాజు, బిసన్న, నల్లన్న తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టండి

కర్నూలు (టౌన్): ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున నగరంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని నగరపాలక కమిషనర్ రామలింగేశ్వర్ ఆదేశించారు. ఆయన సోమవారం నగరంలోని బుధవారపేట, బి.క్యాంపు, హౌసింగ్ బోర్డు కాలనీ, సిల్వర్ జూబ్లీ కళాశాల, దేవనగర్ ప్రాంతాల్లో ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విశ్వేశ్వర రెడ్డితో కలిసి పర్యటించారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మేస్త్రీలకు సూచించారు.

సంక్షేమ ప్రదాత.. అభివృద్ధి విధాత

- వాడవాడలా వైఎస్సార్ వర్ధంతి
- నివాళులర్పించిన నాయకులు, ప్రజలు

కర్నూలు సిటీ: దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి నేటికీ పేదల గుండెల్లో స్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నారని వైఎస్సార్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ అన్నారు. సోమవారం కర్నూలు రూరల్ మండల పరిధిలోని గార్గేయపురంలో వైఎస్సార్ వర్ధంతిలో పాల్గొని రాజన్న విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల ప్రయోజనాలను లోకానికి చాటిచెప్పాడని కొనియాడారు. పేదవాడి అవసరాలు తెలుసుకుని పథకాలు అందజేశారని అందుకే వారి గుండెల్లో కొలువయ్యారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు ప్రసన్నకుమార్, మౌలాలి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు నెహిమియా, పార్టీ రైతు విభాగం రాష్ట్ర నాయకులు శ్రీనివాసరెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు డి.వాసు, ఎంపీటీసీ కృష్ణ, ప్రతాప్ రెడ్డి, ఉల్చాల సర్పంచ్ సాగర్, సురేష్, రామకృష్ణ యాదవ్, పెద్ద భద్రారెడ్డి, చిన్న భద్రారెడ్డి, సంపత్, మహేశ్వరరెడ్డి, అమర్నాథ్ రెడ్డి, మోహన్ రెడ్డి, మధు శేఖర్, అల్లావుద్దీన్, శివుడు, ఎదురురూ వెంకటేశ్వర్లు, పి.రుద్రవరం వెంకటేష్, దస్తగిరి, బి.తాండ్రపాడు మోహన్, మాజీ సర్పంచ్ బజారి, పడిదెంపాడు వెంకటేష్, మక్బుల్ హుసేన్, ప్రసాద్, ఆదాము, ఎల్లరాజు పాల్గొన్నారు.

సి.బెళగల్: రాష్ట్ర ప్రజల గుండెల్లో వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారని ఎంపీపీ బొంతల మునెప్ప అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా సోమవారం వైఎస్సార్ అభిమానులు, ఉప సర్పంచ్ ఎస్ఎం ఇబ్రహీం, తిరమలేష్, కర్నూలు మార్కెట్ యార్డు డైరెక్టర్ ఎస్ఎం బాషా, సర్పంచ్ పాండురంగన్న, సింగల్ విండో మాజీ అధ్యక్షుడు సీబీ గోవింద రెడ్డి, కార్యకర్తలతో కలిసి స్థానిక వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే.. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి మండల నాయకులతో కలిసి నివాళులర్పించారు. జేసీఎస్ మండల కన్వీనర్ సీబీ తులసిరెడ్డి, పార్టీ మండల కార్యదర్శులు మహానంది, బాయికాటి మద్దిలేటి, ముందరింటి వెంకటేష్, మండల కోఆప్షన్ సభ్యుడు హారున్, పులిరాజు, రఘురెడ్డి, ఫారుక్, లింగేష్, శ్రీనివాసరెడ్డి, ప్రకాష్ ఆచారి పాల్గొన్నారు.

కోడుమూరు రూరల్: సంక్షేమ పథకాలతో పేదల హృదయాలను గెలుచుకున్న నేత వైఎస్సార్ అని జెడ్పీటీసీ సభ్యుడు రఘునాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతిని కోడుమూరులో మండల కన్వీనర్ రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్ర పటానికి సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, స్థానిక నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. నాయకులు సోమన్న, డిష్ రవి, శివరాముడు, జగదీష్, మాసుం, కర్ణ, సురేష్, మద్దిలేటి, మక్బుల్, లింగమూర్తి, రాజు, సురేష్ పాల్గొన్నారు. అలాగే.. వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ ఎం.ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏకాంబరం, ప్రతాప్‌రెడ్డి, కర్ణ, వెంకటేశ్వర్లు, వెంకట్, జీవన్ నివాళులర్పించారు.



వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డా.ఆదిమూలపు సతీష్

గూడూరులో..

గూడూరులో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు స్థానిక వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గూడూరు మున్సిపల్ చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్‌లు పిఎన్.అస్లామ్, లక్ష్మన్న మాట్లాడుతూ పేద ప్రజలంతా సుఖంగా జీవించాలన్న తలంపుతో వైఎస్సార్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు.



సి.బెళగల్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కౌన్సిలర్లు ఖలీల్, కిశోర్‌కుమార్, నందకిశోర్, కో–ఆప్షన్ సభ్యులు మదర్‌శావలి, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ ఆబేలు, నాయకులు పత్తి రంగడు, సత్యాలు, హబీబ్, ప్రభాకర్, శ్రీను, సుంకప్ప, రంగన్న, శీలన్న, శివకుమార్, సమీర్ పాల్గొన్నారు.



ఓర్వకల్లులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



హుసేనాపురంలో మహనీయుని చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



గడివేములలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ,నాయకులు



బూజునూరులో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శివరామిరెడ్డి

ఆరోగ్య ప్రదాత డాక్టర్ వైఎస్సార్

- వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి
- మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళి

కల్లూరు : దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్య శ్రీ పథకం తీసుకువచ్చి ఆరోగ్యప్రదాతగా నిలిచారని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతిని కల్లూరు అర్బన్ శరీన్‌నగర్‌లో నిర్వహించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి వైఎస్సార్ విగ్రహానికి పాలభిషేకం చేసి, అనంతరం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలందరికీ నాణ్యమైన వైద్యం ఉచితంగా అందించాలని ఆరోగ్యశ్రీ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. దీంతో పేదలకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్య అందుబాటులోకి వచ్చిందన్నారు. నాటి నుంచి నేటి వరకు ఈ పథకం కింద ఎంతో పేదలకు ఉచితంగా వైద్యం అందిందని చెప్పారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య శ్రీ పథకం పరిధిని విస్తరించరని గుర్తు చేశారు. దేశంలోనే రైతులకు ఉచితంగా విద్యుత్ పథకం ఉమ్మడి ఏపీలో ప్రారంభమైందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అలాగే పేద విద్యార్థులందరూ ఉన్నత చదువులు చదువుకోవాలని ఫీజురీయింబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకువచ్చారన్నారు. హరితాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా జలయజ్ఞం పథకం ద్వారా ప్రాజెక్టులను నిర్మించారని గుర్తు చేశారు. రాయలసీమకు హంద్రీనీవా సుజల ప్రవంతి, గాలేరు నగరి ఎత్తిపోతల పథకం, ఎస్ఆర్‌బీసీ తదితర ఎన్నో ప్రాజెక్టులు తీసుకువచ్చారన్నారు. రైతుబాంధవుడుగా, సంక్షేమ సారథిగా ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచారని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సుదర్శన్‌రెడ్డి, నారాయణరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, అరుణ, శ్వేతారెడ్డి, నాయకులు మహేశ్వర్‌రెడ్డి, హేమలత, జయన్న, హుస్సేన్ ఆలం, శివ, సురేష్, శివారెడ్డి, భూపాల్ రెడ్డి, పి.డి.బాషా, శ్రీధర్‌రెడ్డి, ఎ. హనుమంతురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓర్వకల్లు : దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఎంపీపీ తిప్పన్న, జడ్పీటీసీ సభ్యులు రంగనాథ్‌గౌడు అన్నారు. ఓర్వకల్లులో వైఎస్సార్ విగ్రహానికి పలువురు పార్టీ నాయకులు పూలమాలలతో నివాళులర్పించగా, హుసేనాపురంలో మహానేత చిత్రపటానికి నివాళులర్పించి అభిమానం చాటుకున్నారు. కార్యక్రమంలో నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, గోపా రమణారెడ్డి, నాగలింగేశ్వరరెడ్డి, మీనిగ చంద్రశేఖర్‌రెడ్డి, తోట లక్ష్మిరెడ్డి, రామేశ్వరరెడ్డి, చిన్న పుల్లారెడ్డి, తోట కృష్ణారెడ్డి, మాజీ సర్పంచు చిన్న అయ్యన్న, గోపా మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాణ్యం : మండలకేంద్రంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సద్దల సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుబ్బరాయుడు, కోఆప్షన్ సభ్యుల జాకీర్‌హుసేన్, చందమామ బాబు, ఎల్లగౌడ్, టైలర్‌బాషా, సుబ్రమణ్యం, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు. అలాగే కందికాయపల్లె సర్పంచ్ రామచంద్రుడు ఆధ్వర్యంలో సిమెంట్ నగర్‌లోని మహానేత విగ్రహానికి పూలమాలల నివాళులర్పించారు.

గడివేముల: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి రైతుల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించి రైతుబాంధవుడిగా పేరు తెచ్చుకున్నారని జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ శివరామిరెడ్డి కొనియాడారు. సోమవారం గడివేములలో వైఎస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మహేశ్వరరెడ్డి, ఉప సర్పంచ్ బాలచెన్ని, వైఎస్సార్‌సీపీ నాయకులు దేశం నాగేశ్వరరెడ్డి, సంజీవరెడ్డి, మధుసూదన గుప్తా, వెంకటేశ్వర్లు, సీవీ రమణయ్య పాల్గొన్నారు. అలాగే మండలంలోని బూజునూరు గ్రామంలో మండల కన్వీనర్ శివరామిరెడ్డి, రఘుమాధవరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు. బిలకలగూడూరు గ్రామంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు పోగుల చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గని గ్రామంలో సర్పంచ్ కత్తి తులశమ్మ, ఉప సర్పంచ్ శివానంద రెడ్డి, గని ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. ఎల్‌కేతండా గ్రామంలో వైస్ ఎంపీపీ కాలునాయక్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు. దుర్వేశి గ్రామంలో సర్పంచ్ మండ్ల మమత ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు.

వైఎస్సార్‌కు కాంగ్రెస్ నాయకుల నివాళి

కల్లూరు: కల్లూరు అర్బన్ పరిధి 21 వార్డులోని పార్థసారథి నగర్‌లో ఉన్న పార్కులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగతనేత ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంట్ జిల్లా కమిటీ, ఏఐసీసీ మెంబర్ లక్ష్మీనరసింహ యాదవ్ హాజరై వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలస్వామి, రమణ, పఠాన్ హబీబ్ ఖాన్, జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



గూడూరులో నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ పీఎన్ అస్లామ్



కోడుమూరులో నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ రఘునాథ్‌రెడ్డి తదితరులు

అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి

ఓర్వకల్లు : ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు ప్రభావిత ప్రాంతాలలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి సూచించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ శివనాగప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తహసీల్దార్ వెంకటరమణ, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ హాజరయ్యారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో నియోజకవర్గంలో అలాంటి పరిస్థితులను అధికమించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రధానంగా పైపులైన్ ద్వారా లీకేజీతో తాగునీరు కలుషితం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా పల్లెల్లో పారిశుద్ధ్యం లోపించకుండా చూడాలన్నారు.



పాణ్యం అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు చరిత

ప్రొటోకాల్‌ను విస్మరించిన అధికారులు

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన అధికారుల సమావేశంలో అధికారులు ప్రొటోకాల్‌ను విస్మరించడం విమర్శలకు తావిస్తోంది. సాధారణంగా వర్ష ప్రభావిత ప్రాంతాలపై సమీక్షించేటప్పుడు సంబంధిత ఎంపీపీ తిప్పన్న, జెడ్పీటీసీ సభ్యులు రంగనాథ్‌గౌడుకు అధికారుల నుంచి ఎలాంటి పిలుపు లేకపోవడం చర్చనియాంశంగా మారింది. దీంతో అధికారులు నిర్వహించింది అధికారిక సమావేశమా? రాజకీయ సమావేశమా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

వరద నష్టం అంచనా వేయండి

పాణ్యం/గడివేముల అధిక వర్షాలతో వరద నీటి ప్రవాహం వలన జరిగిన నష్టాన్ని అధికారులు అంచనా వేయాలని ఎమ్మెల్యే గౌరు చరిత ఆదేశించారు. సోమవారం పాణ్యం, గడివేములలో రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయశాఖ అధికారుతో సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండలంలో అధికంగా వర్షాల కారణంగా నష్టపోయిన పంటపొలాలు, వరదనీరు నిల్వ లేకుండా చేయాలన్నారు. అనంతరం మండల కేంద్రమైన పాణ్యంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాలను సందర్శించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

నోటీసులపై ఇంద్రజిత్ కాలనీ వాసుల ఆందోళన



టీబీబీ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ఇంద్రజిత్ కాలనీ వాసులు

కోడుమూరు రూరల్: కోడుమూరులో తుంగభద్ర దిగువ కాలువ స్థలంపై వేసుకున్న గుడిసెలను తొలిగించాలంటూ టీబీబీ అధికారులు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ సోమవారం ఇంద్రజిత్ కాలనీ వాసులు సీపీఐ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్, టీబీబీ కార్యాలయాల ఎదుట ఆందోళన చేపట్టి నిరసన తెలిపారు.సీపీఐ నాయకులు కృష్ణా, రాజు మాట్లాడారు. ఏళ్ల తరబడి నిరుపయోగంగా ఉన్న కాలువ స్థలంలో పేదలు గుడిసెలు వేసుకుని జీవిస్తుంటే టీబీబీ అధికారులు నోటీసుల పేరుతో వేధించడం మంచిది కాదన్నారు. ఇదే కాలువ స్థలాన్ని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఆక్రమించుకుని అమ్ముకుంటున్నా వారిని ఏమీ చేయలేకపోయినా, పేదలపై పడడం దారుణం అన్నారు. శేషు కుమార్, కాలనీ వాసులు గిడ్డమ్మ,దస్తగిరమ్మ,బాలమ్మ,సుబ్బమ్మ, వెంకటేశ్వరమ్మ, వెంకట రాముడు, తిమ్మప్ప పాల్గొన్నారు.

సోలార్ పరిశ్రమ స్థాపనను ఉపసంహరించుకోవాలి

ఓర్వకల్లు : మండలంలోని ఉయ్యాలవాడ గ్రామ సమీపంలో సోలార్ పరిశ్రమను స్థాపించాలనే నిర్ణయాన్ని గ్రీన్‌కో సంస్థ వారు ఉపసంహరించుకోవాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం డిమాండ్ చేశారు. సోమవారం ఉయ్యాలవాడ రైతులతో మాట్లాడి సదరు భూములను పరిశీలించారు. అనంతరం సీపీఐ మండల కార్యదర్శి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. జగన్నాథం మాట్లాడుతూ.. గ్రామంలో సన్న, చిన్నకారు రైతులు సాగు చేసుకుంటున్న భూములను సోలార్ పరిశ్రమకు తీసుకోవాలనుకోవడం దారుణమన్నారు. రైతులు సాగు చేసిన పంటలను వారు పరిశీలించారు. గ్రామంలో 1200 మంది రైతులకు సంబంధించి సుమారు 4 వేల ఎకరాలకు పైగానే వున్నాయని గుర్తించారు. ఈ భూముల్లో మామిడి, అరటి, పసుపు, కూరగాయలు, ఆకుకూరలు, మొక్కజొన్న, పొగాకు, పత్తి తదితర పంటలను సాగు చేసి జీవనం సాగిస్తున్నారని చెప్పారు. ప్రతి పొలాలని రెండు, మూడు బోరుబావులు వున్నాయని, ప్రస్తుతం బహిరంగ మార్కెట్ ప్రకారం ఎకరా రూ.50 లక్షల వరకు ధర పలుకుతుందన్నారు. ఇంతటి ఖరీదైన భూములలో సోలార్ పరిశ్రమ స్థాపించాలనుకోవడం అవివేకమని విమర్శించారు. ఇప్పటికైనా రైతుల భూములను తీసుకోవాలనే ఆలోచనను విరమించుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి సుధాకర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు సురేంద్ర, రైతులు మహబూబ్‌బాషా, వెంకటరమణ, సుధాకర్, నాగేంద్ర, పుల్లయ్య పాల్గొన్నారు.



ఆందోళన చేపడుతున్న రైతు సంఘం నాయకులు

మట్టి వినాయకులను పూజిద్దాం



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కల్లూరు: వినాయక చవితి రోజున మట్టి వినాయకులను పూజిద్దాం.. ప్రకృతిని కాపాడుకుందామని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కల్లూరు ఎస్టేట్‌లోని శ్రీ అవధూత రామిరెడ్డి తాత గోశాలలో మట్టి వినాయకులను పూజిద్దామని పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణ కాలుష్యం తగుతుందన్నారు. కార్యక్రమంలో గోశాల అధ్యక్షులు దాసరి రామచంద్రారెడ్డి, సాయిరామ్‌రెడ్డి, గోవిందరాజులు, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరుగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక

కోడుమూరు రూరల్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం పట్టణంలోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో వేర్వేరుగా నిర్వహించారు. దీంతో ఎక్కడ దే కార్యక్రమం జరుగుతుందో తెలియక ప్రజలు తికమక పడ్డారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఎప్పుడూ తహసీల్దార్ కార్యాలయంలోనే జరిగేది. అయితే వీడియో కాన్ఫరెన్స్ సిస్టమ్ పనిచేయకపోవడంతో తహసీల్దార్ వెంకటేష్ నాయక్ ల్యాప్ టాప్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఏర్పాటు చేసుకోగా, ఎంపీడీఓ చంద్రశేఖర్ తన కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. దీంతో కొందరు అధికారులు తహసీల్దార్ కార్యాలయంలో, మరి కొందరు ఎంపీడీఓ కార్యాలయంలో హాజరుకావడంతో ఏమి జరుగుతుందో తెలియక అర్జీలు ఇవ్వడానికి వచ్చిన ప్రజలు ఇబ్బంది పడ్డారు.

సి.బెళగల్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం – పీజీఆర్ఎస్) కార్యక్రమ నిర్వహణపై మండల అధికారుల నిర్లక్ష్యం మూడు వారాలుగా కొనసాగుతూనే ఉంది. కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై తహసీల్దార్ విజయశ్రీ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో కార్యక్రమానికి వచ్చేందుకు మండల అధికారులు, ప్రజలు మూడు వారాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో పీజీఆర్ఎస్ కార్యక్రమంను తహసీల్దార్ నిర్వహించాల్సి ఉంటుంది. అయితే తహసీల్దార్ పీజీఆర్ఎస్ నిర్వహణకు వీసీ రావడం లేదని తన సెల్‌ఫోన్‌లో పీజీఆర్ఎస్‌ను జూమ్ మీటింగ్‌లో లాగిన్ అయ్యారు. కార్యక్రమానికి వచ్చిన ఇతర మండల అధికారులను సైతం దాదాపు 11 గంటల సమయంలో వారిసెల్ ఫోన్లలో లాగిన్ అవ్వమని తహసీల్దార్ సూచించారు. అయితే అధికారుల సెల్‌లకు జూమ్ మీటింగ్ లాగిన్ లింక్‌ను కూడా పంపకపోవడంతో వారు లాగిన్ కాలేదు. అలాగే.. ఎంపీడీఓ రాముడు, ఈఓఆర్డీ సందీప్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గోనేనాయక్ ఎంపీడీఓ కార్యాలయంలో వీసీలో పాల్గొన్నారు. కాగా అక్కడ వచ్చే వీసీ తహసీల్దార్ కార్యాలయంలో రాకపోవడం ఏంటని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



సెల్‌ఫోన్‌లో లాగిన్ కావాలని అధికారులకు సూచిస్తున్న తహసీల్దార్ విజయశ్రీ